## వ్యవసాయ పరపతి

# ప్రత్యక్ష రుణాలిచ్చేవి.. గ్రామస్థాయిలో సాయపడేవి

- గ్రామీణ రుణంలో ఒక ముఖ్య భాగం వ్యవసాయ పరపతి. ఇది వ్యవసాయ విత్తాన్ని సమకూరుస్తుంది.
- వ్యవసాయ ఉత్పాదకాలు కొనుగోలు చేయడానికి, వ్యవసాయ పనులు నిర్వహించడానికి అవసరమైన ద్రవ్యాన్ని వ్యవసాయ విత్తం అంటారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను, ఉత్పత్తిని పెంచడంలో వ్యవసాయ విత్తం పాత్ర కీలకమైంది. వ్యవసాయదారుడు తన విత్త అవసరాలను మొత్తం తన సొంత వనరుల నుంచి మాత్రమే సమకూర్చుకోలేడు. చాలా వరకు పరపతి మీద ఆధారపడవలసి ఉంటుంది. ముఖ్యంగా సన్నకారు, ఉపాంత రైతులు పరపతి మీద ఎక్కువగా ఆధారపడతారు.
- కాల ప్రాతిపదిక మీద వ్యవసాయ పరపతిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు

1. **స్వల్పకాలిక పరపతి :** విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, పశుగ్రాసం, కూలీలకు వేతనాలు మొదలైన అవసరాల కోసం పొందే పరపతి స్వల్పకాలిక పరపతి. దీన్ని 12-15 నెలల వ్యవధిలో తిరిగి చెల్లించవలసి ఉంటుంది.
2. **మధ్యకాలిక పరపతి :** భూమిని మెరుగుపరచడం, బావుల తవ్వకం, పశువులు, వ్యవసాయ పనిముట్లు కొనుగోలు మొదలైన అవసరాల నిమిత్తం సమకూర్చుకునే పరపతి మధ్యకాలిక పరపతి. 15 నెలల నుంచి 5 సంవత్సరాల కాల వ్యవధిలో దీన్ని తిరిగి చెల్లించవలసి ఉంటుంది.
3. **దీర్ఘకాలిక పరపతి:** శాశ్వతంగా భూమిని అభివృద్ధి చేయడం కోసం అదనపు భూమిని, మోటారు ఇంజిన్ల మొదలైన వాటి కొనుగోలుకు ఎక్కువ మొత్తంలో పరపతి అవసరం అవుతుంది. దీన్ని తక్కువ కాలంలో తిరిగి చెల్లించడానికి సాధ్యపడదు. ఈ రకం పరపతి 15-20 సంవత్సరాల కాలంలో తీర్చవలసి ఉంటుంది.

- వ్యవసాయ పరపతిని అందించే రంగాలను బట్టి రెండు రకాలుగా విభజించారు. అవి..

**వ్యవసాయ పరపతి మూలాధారాలు**

**సంస్థాగతం కాని పరపతి**
వడ్డీ వ్యాపారులు, ఏజెంట్లు,
వ్యాపారులు, స్నేహితులు
బంధువులు
భూస్వాములు

**సంస్థాగత పరపతి**
ప్రభుత్వం పరపతి
సహకార సంస్థలు
వాణిజ్య బ్యాంకులు
గ్రామీణ బ్యాంకులు

**1. సంస్థాగతం కాని రుణాలు**

- వ్యవసాయదారులు తమ పరపతి అవసరాల కోసం వడ్డీ వ్యాపారులు, భూస్వాములు, వ్యాపారులు, బంధువులు, మిత్రుల నుంచి అధిక వడ్డీ రేటుకు తీసుకునే రుణాలను సంస్థాగతం కాని రుణాలు అంటారు.
- 1951-52లో మొత్తం పరపతి అవసరాల్లో 93 శాతం ఈ మూలాల నుంచి సమకూరింది. 1969లో బ్యాంకుల జాతీయీకరణ తరువాత సంస్థాగత పరపతి వాటా పెరుగుతూ వచ్చినందువల్ల సంస్థగతం కాని పరపతి వాటా తగ్గుతూ వస్తుంది. 2016-17లో సంస్థాగతం కాని పరపతి వాటా 30 శాతానికి తగ్గింది.

**1. వడ్డీ వ్యాపారులు:** 1950-51లో వడ్డీ వ్యాపారులు 69.7% రుణాలు ఇచ్చేవారు. 2013 నాటికి వీరి వాటా 25.8% పెరిగింది. దీనికి ప్రధాన కారణం సంస్థాగత పరపతి రోజురోజుకు పెరుగుతూ ఉండటమే. అయినప్పటికీ రైతులు తమ పరపతి అవసరాల కోసం 1/4 వంతు కంటే ఎక్కువ వడ్డీ. వ్యాపారులపైనే ఆధారపడవలసి వస్తుంది. 1995-96లో వడ్డీ వ్యాపారులు అధికంగా రుణాలు ఇచ్చేవారు.

**2. భూస్వాములు:** సంస్థాగత పరపతిలో భూస్వాములు కూడా రుణాలు ఇస్తారు. ఉపాంత, చిన్న రైతుల అవసరాలకు వీరు రుణాలు ఇస్తారు.

**3. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు:** వ్యాపారులు కమీషన్ ఏజెంట్లు రుణాలు అందించినప్పటికీ రైతులు పంట చేతికి వచ్చిన వెంటనే వారిపై ఒత్తిడి తీసుకొచ్చి రుణాలు వసూలు చేస్తారు. దీని వల్ల రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు.

**4. బంధువులు, స్నేహితులు:** వీరు తక్కువ వడ్డీకి కాని, అసలు వడ్డీ లేకుండా కాని రుణాలు ఇస్తారు.

- సంస్థాగత పరపతి సౌకర్యం పెరిగినప్పటికీ కొన్ని సందర్భాల్లో బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, సహాయ నిరాకరణ వైఖరి వల్ల కౌలుదార్లకు పరపతి ఇవ్వడానికి అనుమతించని నిబంధనల వల్ల సకాలంలో తగినంత మొత్తంలో పరపతి లభించని సన్నకారు ఉపాంత రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలకు గురవుతున్నారు. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, బంధువులు, భూస్వాములు కూడా రైతులకు రుణాలు ఇస్తుంటారు.

**2. సంస్థాగత రుణాలు**

- వాణిజ్య బ్యాంకులు, సహకార పరపతి సంఘాలు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల నుంచి రైతులు పొందే రుణాలను 'సంస్థాగత రుణాలు' అందురు. ఇందులో ప్రభుత్వం నుంచి ప్రత్యక్ష రుణాలు ప్రస్తుతం లేవు.
- సంస్థాగత పరపతి 1951లో 7 శాతం నుంచి 2017లో 61 శాతానికి పెరిగింది. మొత్తం వ్యవసాయ పరపతిలో 3 సంస్థాగత, సంస్థేతర మూలాధారాల ఉమ్మడి వాటా 9 శాతం వరకు ఉంది.



**గమనిక :** 1. వరదలు, కరవుకాటకాలు సంభవించినప్పుడు ప్రభుత్వం ప్రత్యక్షంగా రైతులకు తక్కువ వడ్డీ గల రుణాలు ఇచ్చేది. వాటినే 'తక్కావి రుణాలు' అంటారు. 1950-51లో 3 శాతం, 1995-69లో 5 శాతం. ప్రస్తుతం ఈ రుణాలు మంజూరు చేయడం లేదు.
2. సహకార సంస్థలు, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు - ఈ విధంగా అనేక సంస్థల ద్వారా వ్యవసాయ పరపతి అందించే విధానాన్ని 'బహుళ సంస్థల విధానం' అంటారు.

1. **సహకార వ్యవస్థ - వ్యవసాయ పరపతి**

- 1901లో లార్డ్ కర్జన్ ప్రభుత్వం కరువు కాటకాల సంఘాన్ని నియమించింది. దీనికి చైర్మన్‌గా మెక్‌డోనాల్డ్, సలహాదారుడిగా హెన్రీ ఉల్ఫ్ వ్యవహరించారు. భారత్‌లో సహకార ఉద్యమ పితామహుడు సర్ ఫెడరిక్ నికల్సన్. సహకార ఉద్యమ నిర్మాత నెహ్రూ.
- 1904లో పరపతి రంగంలో సహకార వ్యవస్థ ఇండియాలో (కర్ణాటక రాష్ట్రంలో ప్రారంభమైంది) ఉమ్మడి ఏపీలో 1918 కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ప్రారంభమైంది. సహకార సంస్థలు మొదట పరపతి రంగంలోనే ఏర్పాటు చేయబడింది. 1950-51 నాటికి వ్యవసాయ పరపతికి అవసరమైన మొత్తంలో సహకార పరపతి వాటా కేవలం 3.3 శాతం మాత్రమే. 1954లో అఖిల భారత గ్రామీణ పరపతి సర్వే సంఘం రిపోర్టు ఇచ్చింది. 'సహకారం విఫలమైంది. కానీ సహకారం విజయవంతం కావాలి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థను పటిష్ఠపరచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది.
- 2019-20లో భారత సంస్థాగత వ్యవసాయ పరపతిలో వాణిజ్య బ్యాంకుల వాటా 73%, సహకార 17%, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 10%. సహకార సంఘ నినాదం (అందరి కోసం ఒక్కరు- ఒక్కరి కోసం అందరూ) అఖిల భారత గ్రామీణ పరపతి సర్వే సంఘం సూచనల మేరకు గ్రామీణ సహకార వ్యవస్థను రెండు విధాలుగా ఏర్పాటు చేశారు. అవి.

| సంస్థాగతం కాని పరపతి | సంస్థాగత పరపతి |
|---|---|
| స్వల్ప కాల రుణాలు మాత్రమే లభిస్తాయి | అన్ని రకాల రుణాలు లభిస్తాయి |
| ఉత్పాదక, అనుత్పాదక రుణాలు ఇస్తారు | ఉత్పాదక రుణాలు మాత్రమే ఇస్తారు |
| వడ్డీ రేటు ఎక్కువ ఉంటుంది | వడ్డీ రేటు తక్కువ ఉంటుంది |
| హామీ లేకుండా రుణాలు అందిస్తారు | హామీ ఉంటేనే రుణాలు ఇస్తారు |
| సులభంగా రుణాలందిస్తారు | క్లిష్టమైన ప్రక్రియ ద్వారా అందిస్తారు |
| రుణాల వసూలులో బలవంతపు వసూళ్లు | న్యాయ బద్ధంగా వసూలు |
| రుణ దాత లక్ష్యం లాభార్జన | ఉత్పాదక రంగానికి రుణాలు అందించి అభివృద్ధిని సాధించడం |
| అసలుపై గానీ, వడ్డీ పైన గాని రాయితీలు ఉండవు | ప్రతికూల పరిస్థితుల్లో వడ్డీ మాఫీ చేయవచ్చు |

1. స్వల్పకాల సహకార పరపతి సంస్థలు
2. దీర్ఘకాలిక పరపతి సంస్థలు

సహకార పరపతి
- గ్రామీణ సహకార పరపతి సంస్థలు
  - స్వల్పకాలిక పరపతి సంస్థలు
    - రాష్ట్ర సహకార బ్యాంకు
    - జిల్లా కేంద్ర సహకార బ్యాంకు
    - ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం
  - దీర్ఘకాలిక పరపతి సంస్థలు
    - రాష్ట్ర సహకార వ్యవసాయం గ్రామీణాభివృద్ధి బ్యాంకు
    - ప్రాథమిక వ్యవసాయం గ్రామీణాభివృద్ధి బ్యాంకు
- పట్టణ సహకార పరపతి సంస్థలు

1. **స్వల్పకాల, మధ్యకాల సహకార పరపతి సంస్థలు:** ఇది స్వల్పకాలిక రుణాలు ఇచ్చేందుకు మూడంచెల్లో పనిచేస్తుంది.

ఎ. **ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గ్రామస్థాయిలో పనిచేస్తూ రైతులకు ప్రత్యక్షంగా రుణాలను అందిస్తుంది. వీటికి ప్రవేశ రుసుం, వాటాలు, డిపాజిట్లు, రుణాల ద్వారా నిధులు సమకూరుతాయి. స్వల్పకాలిక పరపతి వ్యవస్థకు గ్రామస్థాయిలో ప్రధానమైన అంశంగా ఈ ప్రాథమిక సంఘాలు పనిచేస్తాయి. రైతులకు ప్రత్యక్షంగా వ్యవసాయ అవసరాల కోసం పనిచేస్తాయి. రైతులకు ప్రత్యక్షంగా ఇవి స్వల్పకాలిక, మధ్యకాలిక పరపతి మంజూరు చేస్తాయి. తక్కువ వడ్డీ వసూలు చేస్తాయి. దీని నుంచి రుణాలు తీసుకున్న రుణ గ్రహీతలు సక్రమంగా తిరిగి చెల్లించకపోవడంతో వీరి ఆర్థిక పరిస్థితి బలహీనపరుస్తుంది. ప్రస్తుతం 2020-21లో 95,238 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు కలవు.

బి. **జిల్లా కేంద్ర సహకార బ్యాంకు:** సాధారణంగా ఒక జిల్లాకు ఒక కేంద్ర బ్యాంకు ఏర్పడుతుంది. అందుకే దీన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అంటారు. ఇది జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సమాఖ్య. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు పరపతి సమకూరుస్తాయి. ఈ విధంగా ఇవి రాష్ట్ర సహకార బ్యాంకుకు, ప్రాథమిక పరపతి సంఘాలకు మధ్యవర్తిగా పనిచేస్తాయి. అన్ని జిల్లాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రవేశ రుసుం, వాటా మూలధనం డిపాజిట్లు, రుణాల ద్వారా నిధులను సమకూర్చుకుంటాయి. ప్రజల నుంచి డిపాజిట్లు స్వీకరిస్తాయి. ఇవి మధ్యకాలిక, దీర్ఘకాలిక పరపతిని ఇస్తాయి. ప్రస్తుతం 2020-21లో 363 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కలవు.

సి. **రాష్ట్ర సహకార బ్యాంకు :** రాష్ట్ర సహకార బ్యాంకు అంటారు. రాష్ట్ర సహకార

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఎకానమీ**

బ్యాంకు అత్యున్నతమైన బ్యాంకు. నిర్వహణ మూలధనంలో 50 నుంచి 90 శాతం వరకు నాబార్డు నుంచి రుణాల ద్వారా సమకూర్చుకుంటుంది. గ్రామీణ పరపతి వ్యవస్థకు, నాబార్డుకు ఇది అనుసంధానంగా వ్యవహరిస్తుంది. కేంద్ర బ్యాంకుల ద్వారా ప్రాథమిక పరపతి సంఘాలకు పరపతి సౌకర్యం కలగజేస్తుంది. వ్యక్తులకు నేరుగా రుణాలు ఇవ్వదు. దీనిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు వాటా దారులుగా ఉండవచ్చు. ప్రజల నుంచి డిపాజిట్లను స్వీకరిస్తుంది.

**గమనిక :** 1987 నుంచి ఏపీలో స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు ఒకేచోట ఇచ్చేందుకు ఏకగవాక్ష విధానాన్ని ప్రవేశపెట్టారు. 2020-21లో 34 రాష్ట్ర సహకార బ్యాంకులు ఉన్నాయి.

**సహకార వారోత్సవాలు:** ప్రతీ సంవత్సరం నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహిస్తారు. 2021లో 68 సహకార వారోత్సవాలు నిర్వహించారు.

- 1925లో బొంబాయి 1932-34లో మద్రాస్, 1940 బెంగాల్, తెలంగాణ హైదరాబాద్ సహకార సంఘాల చట్టం 1952. వీటిన్నంటిని స్థానంలో 1964లో ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం ఏర్పాటు చేశారు.
- భూమి అభివృద్ధి బ్యాంకులు: వ్యవసాయదారులు దీర్ఘకాలిక పరపతి అవసరాలు తీర్చుకోవడానికి సహాయపడే బ్యాంకులను భూమి అభివృద్ధి బ్యాంకులు అంటారు. పూర్వం ఈ బ్యాంకులను 'భూమి తనఖా బ్యాంకులు' అనేవారు. వీటిని 1986 నుంచి భూమి అభివృద్ధి బ్యాంకులని, 2002 నుంచి వ్యవసాయ సహకార గ్రామీణ అభివృద్ధి బ్యాంకులని పిలుస్తున్నారు. మొదటి భూమి తనఖా బ్యాంకును 1920లో పంజాబ్‌లో ప్రారంభించారు. 1925లో మద్రాసులో, 1929లో బొంబాయిలో ఏర్పాటు చేశారు.

2. **దీర్ఘకాలిక రుణాల సహకార సంస్థలు:** ఇందులో దీర్ఘకాలిక రుణాలు ఇచ్చేందుకు రెండంచెల్లో పని చేస్తుంది.

1. జిల్లా స్థాయిలో (PACARDB) Primary Co-operative Agriculture Rural Development Banks
2. రాష్ట్ర స్థాయిలో (SCARDB) State Co-operative Agriculture Rural Development Banks

**PACARDB**
- ఇవి జిల్లా, తాలూక స్థాయిలో పనిచేస్తూ 20 సంవత్సరాల కాలపరిమితి రుణాలు అందిస్తాయి. ఇవి దీర్ఘకాలిక పరపతి అవసరాలు తీరుస్తాయి. భూమి అభివృద్ధి, నేలల పరిరక్షణ ఇతర పెట్టుబడుల కోసం రైతులకు రుణాలను సమకూరుస్తాయి. 732 ఉన్నాయి.

**SCARDB**
- ఇవి రాష్ట్రస్థాయిలో పని చేస్తాయి. 16 ఉన్నాయి. 1975లో కేంద్రం నియమించిన హజారే కమిటీ సహకార పరపతి వ్యవస్థలో సింగిల్ విండో సిస్టమ్‌ను సూచించింది. దీనికి సంబంధించి 1985లో మోహన్‌కందా కమిటీ సూచన మేరకు ఉమ్మడి ఏపీలో సహకార పరపతి వ్యవస్థలో సింగిల్ విండో సిస్టమ్‌ను 1987 నుంచి ప్రారంభించారు.

జీనియస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

# తెలంగాణ భగత్ సింగ్ అని ఎవరిని అంటారు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఆధునిక తెలంగాణ చరిత్ర**



1. **కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. బండెనక బండి కట్టి పాట రచయిత - యాదగిరి
బి. పల్లెటూరి పిలగాడ పశులు కాసే మొనగాడ పాట రచయిత - సుద్దాల హనుమంతు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

2. **కింది వ్యక్తులు, వారి ప్రత్యేకతలను జతపరచండి.**
ఎ. వట్టికోట ఆళ్వార్ స్వామి — 1. తెలంగాణ భగత్ సింగ్
బి. నల్లా నర్సింహులు — 2. తెలంగాణ సాయుధ పోరాట పిత
సి. రావి నారాయణ రెడ్డి — 3. తెలంగాణ టైగర్
డి. అనబేరి ప్రభాకర్ రావు — 4. తెలంగాణ గోర్కి
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-1, బి-2, సి-3, డి-4

3. **కింది వారిలో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారిని గుర్తించండి.**
ఎ. పసునూరు వెంకట రెడ్డి
బి. రేణిగుంట రామిరెడ్డి
సి. అనబేరి ప్రభాకరరావు
డి. చాకలి ఐలమ్మ
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

4. **కింది వాటిలో వట్టికోట ఆళ్వార్ స్వామి రచన కానిది?**
1) మదర్ 2) గంగు
3) ప్రజల మనిషి 4) జైలు లోపల

5. **తెలంగాణ సాయుధ పోరాటంపై రాసిన గ్రంథాలు, వాటి రచయితలను జతపరచండి.**
ఎ. తెలంగాణ సాయుధ పోరాటం నా అనుభవాలు — 1. నల్లా నర్సింహులు
బి. వీర తెలంగాణ నా అనుభవాలు, జ్ఞాపకాలు — 2. రావి నారాయణ రెడ్డి
సి. తెలంగాణ పోరాట స్మృతులు — 3. ఆరుట్ల రామచంద్రారెడ్డి
డి. వీర తెలంగాణ విప్లవ పోరాటం — 4. చంద్ర పుల్లారెడ్డి
1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3 4) ఎ-1, బి-2, సి-3, డి-4

6. **తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు ఆరుట్ల కమలా దేవిని గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన విశ్వవిద్యాలయం ?**
1) కాకతీయ విశ్వవిద్యాలయం
2) ఉస్మానియా విశ్వవిద్యాలయం
3) తెలంగాణ విశ్వవిద్యాలయం
4) ఆంధ్ర విశ్వవిద్యాలయం

7. **నిజాం రాజ్యంపై సైనిక చర్యకు దారితీసిన పరిస్థితులకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. రజాకార్ల దురాగతాలు రోజురోజుకు ఎక్కువైపోవడం
బి. నిజాం సైనిక అధికారి ఇద్రూస్(Edroos) విదేశాల నుంచి ఆయుధాలను కొనే ప్రయత్నం చేశాడు
సి. భారత ప్రభుత్వం నియమించిన ఏజెంట్ జనరల్ కే ఎం మున్షీకి సరైన సౌకర్యాలు కల్పించలేదు
డి. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా పాకిస్థాన్‌తో నిజాం చర్చలు జరిపాడు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

8. **1948లో సెప్టెంబర్ 13 నుంచి 17 మధ్య నిజాం రాజ్యంపై కొనసాగిన సైనిక చర్యను ఏ పేరుతో పిలుస్తారు?**
ఎ. ఆపరేషన్ పోలో బి. ఆపరేషన్ కాటర్ పిల్లర్
సి. గోడార్డ్ ప్లాన్ డి. ఆపరేషన్ విజయ్
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

9. **కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. నిజాం ఐక్యరాజ్య సమితికి పంపించిన బృందానికి నాయకత్వం వహించింది - మొయిన్ నవాజ్ జంగ్
బి. నిజాం ఐక్యరాజ్య సమితిలో భారత్‌కు వ్యతిరేకంగా చేసిన ఫిర్యాదుపై భారత్ తరపున వాదనలు వినిపించింది - రామస్వామి మొదలియార్
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

10. **జాయిన్ ఇండియా ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నేతలను గుర్తించండి.**
ఎ. రావి నారాయణరెడ్డి బి. కేవీ నర్సింగరావు
సి. వీవీ రాజు డి. స్వామి రామానంద తీర్థ
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) సి, డి 4) బి, సి, డి

11. **జతపరచండి.**
ఎ. నిజాం రాజ్యంలో జెండా దినోత్సవం — 1. 1947, సెప్టెంబర్ 2
బి. షోయబుల్లాఖాన్‌ను రజాకార్లు హత్య చేసిన రోజు — 2. 1948, ఆగస్టు 22
సి. హైదరాబాద్ ప్రభుత్వం యధాతథ ఒప్పందం కుదుర్చుకున్న రోజు — 3. 1947, నవంబర్ 29
డి. హైదరాబాద్ పై భారత ప్రభుత్వం చేపట్టిన పోలీసు చర్య — 4. 1948, సెప్టెంబర్ 13
1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-2 4) ఎ-2, బి-1, సి-4, డి-3

12. **హైదరాబాద్‌పై సైనిక చర్యకు సంబంధించి కింది వాటిలో సరైన జతకానిది గుర్తించండి.**
1. మహారాజ సింగ్ - హైదరాబాద్ నుంచి దాడి 2. జే ఎన్ చౌదరి - షోలాపూర్ నుంచి దాడి
3. జనరల్ రుద్ర - విజయవాడ నుంచి దాడి 4. వీపీ మీనన్- రాయచూర్ నుంచి దాడి

13. **భారత ప్రభుత్వానికి నిజాం ప్రభుత్వానికి మధ్య కుదిరిన యథా పూర్వస్థితి ఒప్పందంలో కీలకంగా ఉన్న వ్యక్తులను గుర్తించండి.**
ఎ. ఖాశిం రజ్వీ బి. నవాబ్ అలియార్ జంగ్
సి. నవాబ్ ఛతారి డి. వాల్టర్ మాంక్టన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, డి 4) బి, సి, డి

14. **నా తెలంగాణ కోటి రతనాల వీణ అని దాశరథి కృష్ణమాచార్యులు ఏ జైలు గోడలపై రాశారు?**
1) కరీంనగర్ 2) హైదరాబాద్
3) నిజామాబాద్ 4) వరంగల్

15. **కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. భూ స్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గిరిజన మహిళ మంగ్లీ వీరోచితంగా పోరాడింది
బి. తెలంగాణ సాయుధ పోరాటంలో రాములమ్మ తొలి మహిళా అమరురాలిగా గుర్తింపు పొందింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

16. **హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు అధ్యక్షులుగా, జనరల్ సెక్రటరీగా పనిచేసిన వారిని గుర్తించండి.**
1) మఖ్దూం మొహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి
2) మఖ్దూం మొహినుద్దీన్, రాజ్ బహదూర్ గౌర్
3) రావి నారాయణ రెడ్డి, మఖ్దూం మొహినుద్దీన్
4) రాజ్ బహదూర్ గౌర్, సీజీఎస్ మెల్కోటే

17. **తెలంగాణ సాయుధ పోరాట సమయంలో గ్రామాల్లో ఏర్పడిన వాలంటీర్ దళాల కార్యక్రమాలను గుర్తించండి.**
ఎ. ప్రతి వాలంటీర్ దాడులను ఎదుర్కోవాలి
బి. గ్రామాల్లో ప్రతిరోజు ఊరేగింపు చేయాలి
సి. సంఘం పాటలు పాడాలి
డి. రైతుల దగ్గర నుంచి లెవీ ధాన్యం వసూలుకు సహకరించాలి
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

18. **1952 ఎన్నికల్లో హైదరాబాద్ శాసనసభకు ఎన్నికైన కాంగ్రెస్ నాయకులను వారి నియోజకవర్గాలతో జతపరచండి.**
ఎ. బూర్గుల రామకృష్ణారావు — 1. వనపర్తి
బి. మందుముల నరసింగరావు — 2. మహబూబ్ నగర్
సి. పల్లెర్ల హనుమంతు — 3. కల్వకుర్తి
డి. సురవరం ప్రతాపరెడి — 4. షాద్ నగర్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-4, సి-2, డి-3
4) ఎ-2, బి-3, సి-1, డి-4

19. **కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. మాడపాటి హనుమంతరావు తెలంగాణలో ఆంధ్రోద్యమం అనే పుస్తకం రచించారు
బి. వెల్దుర్తి మాణిక్యరావు తెలంగాణలో స్వాతంత్ర్యోద్యమ చరిత్ర అనే పుస్తకం రచించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

20. **తెలంగాణలో పూర్తిస్థాయి తొలి రాజకీయ పత్రికగా దేన్ని గుర్తించవచ్చు?**
1) ఇండియా 2) ఆంధ్రమాత
3) గోల్కొండ 4) నీలగిరి

21. **కింది పత్రికలు, వాటి సంపాదకులను జతపరచండి.**
ఎ. పాములపర్తి సదాశివరావు — 1. ఆంధ్రమాత
బి. రాజగోపాల్ మొదలియార్ — 2. కాకతీయ
సి. బండారు శ్రీనివాస శర్మ — 3. తెలంగాణ
డి. స్వామి వెంకటరావు — 4. హితబోధిని
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-2, సి-1, డి-4

22. **కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. పల్లెర్ల హనుమంతును పాలమూరు గాంధీ అని పిలుస్తారు
బి. కృష్ణ భూపతిని తెలంగాణ గాంధీ అని పిలుస్తారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2.1 | 3.3 | 4.1 |
| 5.4 | 6.1 | 7.4 | 8.1 |
| 9.3 | 10.4 | 11.1 | 12.4 |
| 13.4 | 14.3 | 15.3 | 16.2 |
| 17.1 | 18.2 | 19.3 | 20.4 |
| 21.2 | 22.3 | | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఇండియన్ బ్యాంక్‌లో

**ఇండియన్ బ్యాంక్‌లో ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 300
- వీటిలో ఏపీ, తెలంగాణ కలిపి 50 ఖాళీలు ఉన్నాయి
- **పోస్టులు:** లోకల్ బ్యాంక్ ఆఫీసర్
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 2
- **వెబ్‌సైట్:** https://www.indianbank.in/career

### ఉడిపి కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో..

**ఉడిపి కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, నేవల్ ఆర్కిటెక్చర్
- **అర్హతలు**, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 5
- **వెబ్‌సైట్:** www.udipicsl.com

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్:ఉద్యమ చరిత్ర, పోటీపరీక్షల ప్రత్యేం: జాగ్రఫీకోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.